## గుర్తు తెలియని పురుగు కుట్టి వ్యక్తి మృతి

మెదక్ అర్బన్, అక్టోబర్ 3: గుర్తు తెలియని పురుగు కుట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలోని దాయరవీధిలో జరిగింది. పట్టణ పోలీసులు కథనం ప్రకారం... పట్టణంలోని దాయర కాలనీలో రాజు (32) సోమవారం రాత్రి భోజనం చేసిన అనంతరం ఇంటి బయట అరుగు మీద పడుకున్నాడు. ఉదయం నిద్రలేపడానికి అత్త ప్రయత్నించగా రాజు నిద్ర లేవలేదు, అలాగే అతని శరీరం నలుపు రంగులోకిమారి ఉందన్నారు. ఏదో గుర్తు తెలియని పురుగు లేదా పాము కరవడం వల్ల చనిపోయినట్లు అనుమానం ఉన్నదని మృతుని భార్య ఏసుమని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై పోచయ్య వెల్లడించారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్

## ఎమ్మెల్యే పద్మ ఆర్థిక సాయం

మెదక్ రూరల్, అక్టోబర్ 3: ఇటీవలే మండలపరిధిలోని ర్యాలమడుగుకి చెందిన చాకలి గంగులు ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా, కుర్తి అనసూయ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంత్‌రెడ్డి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఇరు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థిక సాయం పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డితో పంపించారు. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు ఇంటికి వెళ్లి హన్మంత్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఈగరాజు, సాయిబాబా ముల్కీ పవన్, నాయకులు భిక్షపతి, లక్ష్మాగౌడ్, కిష్టయ్య, సంజీవ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కాశీ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

అల్లాదుర్గం, అక్టోబర్ 3: ఆపద సమయంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరాగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. మంగళవారం అల్లాదుర్గంలోని గడిపెద్దాపూర్‌కి చెందిన నగరపు సాయిలుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును ఆయన అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అన్నిరకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నర్సింహులు

## శ్రీశైలం, తిరుపతికి మెదక్ నుంచి బస్సులు

మెదక్ అర్బన్, అక్టోబర్3: మెదక్ నుంచి శ్రీశైలం, తిరుపతి వెళ్లే భక్తుల సౌకర్యార్థం మెదక్ ఆర్టీసీ డిపో నుంచి బస్సులు నడపడం జరుగుతుందని మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ నుంచి శ్రీశైలంకు ఉదయం 5:40 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, తిరుపతికి వెళ్లే బస్సు సమయం 3:30 గంటలకు మెదక్ డిపో నుంచి బయలుదేరుతుందని పేర్కొన్నారు. దైవదర్శనానికి వెళ్లే భక్తులు రిజర్వేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి



చింతలింగయ్య(ఫైల్)

హత్నూర, అక్టోబర్ 3: చేపలు పట్టేందుకువెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ మత్స్యకారుడు మృతిచెందిన ఘటన హత్నూరా మండలం దౌలాపూర్ గ్రామ శివారులో మంగళవారం జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చింత లింగయ్య(65) మంగళ వారం గ్రామశివారులోని వాగులో చేపలు పట్టేందుకువెళ్లాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోవడంతో స్థానికులు గమనించి నీటిలోనుంచి మృతదేహాన్ని బయటకు తీసినట్లు తెలిపారు. మృతుడు దౌల్తాబాద్ మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షుడుగా కొనసాగుతున్నాడు.



మత్స్య సహకార సంఘాల సభ్యులకు చేప పిల్లలను అందిస్తున్న మత్స్యశాఖ ఏడీ రజని

# మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

### మత్స్యశాఖ ఏడీ రజని చిన్నశంకరంపేటలో చేప పిల్లల పంపిణీ

చిన్నశంకరంపేట, అక్టోబర్3: మండలంలోని వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘాలకు 21,50,000 వేల చేప పిల్లలను అందించామని మత్స్యశాఖ ఏడీ రజని తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల మత్స్య సహకార సంఘాలకు ఆమె చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ.. మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ చేప పిల్లలను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఎంపీవో గిరిధర్‌రెడ్డి, మండలంలోని గ్రామాల మత్స్య సహకార సంఘాల నాయకులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో పటాన్‌చెరులో గద్దర్ విగ్రహావిష్కరణ



పటాన్‌చెరు, అక్టోబర్ 3: పటాన్‌చెరు పట్టణంలో కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గద్దర్ విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. త్వరలోనే గద్దర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పటాన్‌చెరు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా 11అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నిర్ణయించారు. గద్దర్ మృతి చెందిన సమయంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి బస్టాండ్ ముందు గద్దర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు గద్దర్ కాంస్య విగ్రహం పూర్తయింది. 6 ఫీట్ల గద్దెపై గద్దర్ విగ్రహం ప్రతిష్టిస్తారు. మంత్రి తన్నీరు హరీశ్‌రావు విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి



మాట్లాడుతున్న టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మొండిచెయ్యే: చింతా ప్రభాకర్

సదాశివపేట, అక్టోబర్ 3: 65 ఏండ్ల కాంగ్రెస్ హయాంలో ప్రజలకు ఒరిగిపెట్టిందేమిలేదని, కాంగ్రెస్‌కు ఓటేస్తే మొండిచెయ్యే చూపిస్తారని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతాప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ నస్రీన్ నజీర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పె ఆరు గ్యారెంటీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. దేశంలోని రాష్ట్రాలన్ని తెలంగాణ అభివృద్ధిని మెచ్చుకుంటున్నాయన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో కరెంటు సరిగా లేదని, వ్యవసాయానికి కూడా సాగునీరు అందడం లేదన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సీఎం కేసీఆర్ కృషి వల్లనే తెలంగాణ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నదన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా చేయాలని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే తనను ఆశీర్వదించాలని కోరారు. ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వార్డు సభ్యులు తీర్మానం చేశారు. అనంతరం పంచముఖి హనుమాన్ మందిరంలో చింతాప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రకాశ్ చౌదరి, కో-ఆప్షన్ సభ్యులు ఖలీంపటేల్, బీఆర్ఎస్ నాయకుడు సమి, డప్పు నర్సింహులు, కామెల్, చంద్రసేన్, మల్లేశం, రియాజ్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డి

రామచంద్రాపురం/జిన్నారం, అక్టోబర్ 3: ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జనార్దన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఆర్సీపురంలో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కన్వీనర్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గాన్ని నియమించారు. ఆర్సీపురం డివిజన్‌కు చెందిన జనార్దన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించడంతో పాటు కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా సతీశ్‌శెట్కర్, కార్యనిర్వహణ అధ్యక్షులుగా గోవర్ధన్‌రెడ్డి, కరుణసాగర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా దశరథ్‌రెడ్డిలను నియమించారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

మెదక్ అర్బన్, అక్టోబర్ 3: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను జిల్లా ఎలక్టోరల్ లిటరసీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శశిధర్ సందర్శించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ లిటరసీ జిల్లా మానిటరింగ్ కమిటీ కళాశాలలో జరుగుతున్న ఎలక్టోరల్ లిటరసీ పలు కార్యక్రమాలకు సంబంధించి పర్యవేక్షణ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రజాస్వామ్య దేశంలో ప్రతి విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకొని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నరేందర్, మధుసూదన్, కళాశాల నోడల్ ఇన్‌చార్జి అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చెరువులో చేప పిల్లలను వదులుతున్న సర్పంచ్ జ్యోతి

## మత్స్యకారుల అభివృద్ధికి సీఎం కృషి

చిన్నశంకరంపేట, అక్టోబర్ 3: మత్స్యకార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నారని సర్పంచ్ బండెల్లి జ్యోతి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని జంగరాయికానుగ చెరువులో 72,000 చేప పిల్లలను వదిలారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేతి వృత్తుల వారిని పట్టించుకున్న పాపాన పోలేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారని సర్పంచ్ జ్యోతి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మాజీ ఏఎంసీ డైరెక్టర్ ప్రభాకర్, ఉప సర్పంచ్, లక్ష్మీపతి, మత్స్య సహకార సంఘం నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA: AT HYDERABAD**

W.P.No. 4814 of 2019

Between:

M. Uma Maheswara Rao ...Petitioner

AND

The State of Telangana & others ...Respondents

To

1. Paruchuri Koteshwara Rao, S/o. Late P Yellamandaiah (Respondent No.10)
2. B.V.Chiranjeevi, S/o Boppudi Venkateshwar Rao (Respondent No.15)
3. B.V.Harinath Babu, S/o. Boppudi Venkateshwar Rao (Respondent No.16)
4. B. Richith Kumar, S/o Late Boppudi Venkatapurna Satyanarayana Chowdary (Respondent No.17)
5. Anne Nageshwar Rao, S/o Late Anne Bhanu Prasad Rao (Respondent No.18)
6. Koneru Dhanapal, S/o Venkatrathnam (Respondent No.19)
7. Yelmanchili Sudheer, S/o. Sambasiva Rao (Respondent No.20)
8. Gangumalla Narasimha Reddy, S/o Late Krishna Reddy(Respondent No.21)
9. Nekkalapudi Rambabu, S/o. Subba Rao (Respondent No.22)
10. Nekkalapudi Nageswara Rao, S/o. Subba Rao (Respondent No.24)
11. Gangumalla Shiva Reddy, S/o Late Krishna Reddy(Respondent No.25)
12. Kuchipudi Shyam Prasad, S/o K Gopal Rao(Respondent No.26)
13. Smt. K Padma, W/o Ramesh Babu, D/o Manne Chalapathi Rao (Respondent No.27)
14. Ganta Jyothi Babu, S/o Ganta Koteshwara Rao (Respondent No.30)
15. Y. Laxmiparipurna, W/o Suryanarayana (Respondent No.31)
16. Anne Venkateshwar Rao, S/o Anne Bhanu Prasad Rao (Respondent No.36)
17. S. V. Subba Rao, S/o Late Veeraraghavaiah (Respondent No.37)
18. Y. Govardhan Rao, S/o. Venkat Rao (Respondent No.38)
19. A. Raghavaiah, S/o A. Subba Rao (Respondent No.39)
20. A. Suresh, S/o. Satyanarayana (Respondent No.40)
21. Boppudi Bhoopathi Koteshwar Rao, S/o. Boppudi Kurma Rao (Respondent No.41)
22. S. Nageshwar Rao, S/o Late Subba Rao (Respondent No.43)
23. S. Sambashiva Rao, S/o Late Govindaramaiah (Respondent No.46)
24. S. Buchiramaiah, S/o Venkataramanaiah (Respondent No.47)
25. S. Raja Rao, S/o Late S. Veeraraghavaiah (Respondent No.48)
26. S. Kakuleshwara Vara Prasad, S/o. S Venkatasubbaiah (Respondent No.49)
27. P.Ramesh Babu, S/o. Sri. (Late) Veerabadhra Rao (Respondent No.51)
28. Boppudi Sivaram Prasad, S/o. Kurma Rao (Respondent No.53)
29. Boppudi Venkateswara Rao, S/o. Kurma Rao (Respondent No.55)
30. Boppudi Radha Krishna, S/o. Kurma Rao (Respondent No.56)

(All are R/o.Gopalakrishna puram, Hakimpet Gram Panchayat, Yeldurthy Mandal, Medak District)

Take notice that the petitioner has filed the writ petition questioning the Order No.F3/236/ROR/2017 dated 25.10.2017 of the District Collector, Medak and consequential proceedings of the Tahsildar, Yeldurthy Mandal in proceedings Lr.No.B/258/2018 dated 22.04.2018 on the file of the Hon'ble High Court for the State of Telangana. The Hon'ble Court vide Orders dated 26-09-2023 pleased to permit the petitioner to serve notice on you being the respondents by way of publishing the present notice and the matter is posted to 16-10-2023. Therefore, please take notice that in default of your appearance on the above mentioned day either in person or through advocate, the matter will be heard and decided in your absence.

**"By Order of the Court"**

Hyderabad
Dt. 30.09.2023

Sd/- **P.Soma Sekhara Naidu**
Advocate
#103, Venkatarama Towers 3-6-69, Basheerbagh, Hyderabad-500029.
Ph: **8897636736**